


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం | 1 జూన్ 2025

పేజీలు 8




# చమర్తిని సన్మానించిన తెలుగు తమ్ముళ్లు

- మహానాడుకు భారీగా తరలి వెళ్ళిన తెలుగు తమ్ముళ్లు సత్తా చాటారు
- సుండుపల్లి తెలుగు తమ్ముళ్లకు అండగా ఉంటా
- రాజంపేట నియోజక ఇంచార్జి మరియు పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**సుండుపల్లి,మేజర్ న్యూస్:** శనివారం సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కడపలో జరిగిన మహానాడు సభ విజయవంతం చేయడంపై రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ని పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు దృశ్యాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ కడపలో జరిగిన మహానాడు ను ప్రతి ఒక్కరూ ప్రతిష్టత్మకంగా తీసుకొని ముఖ్యంగా తెలుగు తమ్ముళ్లు మరియు మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు ప్రతి ఒక్కరూ విజయవంతం చేసినందుకు వారికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా సుండుపల్లి మండలంలో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడై అందరూ ఏకతాటిపైకి వచ్చి కలిసికట్టుగా పనిచేసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, టిడిపి ముఖ్య నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# పింఛన్ల పంపిణీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం నేరుగా తాళ్లపాక గ్రామాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పింఛన్ల లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ప్రతినెల 1వ తేదీ పెన్షన్లు ఇస్తున్నారా లేదా? పింఛన్ల పంపిణీ చేసేటప్పుడు ఎవరైనా డబ్బు ఇమ్మని అడుగుతున్నారా, నీకు ప్రతినెల ఒకటో తేదీ ఎంత పింఛను ఇస్తున్నారని లబ్ధిదారులను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మిగతా 2లో



# నిండుకుండలా జరికోన ప్రాజెక్ట్

- సాగు తాగనీరు అందక రైతుల అగచాట్లు
- అర్ధాంతరంగా ఆగిపోయిన కాలువ పనులు
- పట్టించుకోని అధికారులు

**సంబేపల్లి మేజర్ న్యూస్:** సంబేపల్లి మండల సరిహద్దు ప్రాంతంలో 0.3 టిఎంసి సామర్థ్యంతో రూ 1.15 కోట్లు హెచ్చించి ప్రజలకు తాగునీరు సాగునీరు అందించేందుకు జరిగిన ప్రాజెక్టును నిర్మించారు సంబేపల్లి మండలానికి 15 00 ఎకరాలకు సాగునీరు సంబేపల్లి చిన్నమండెం మండలాలకు తాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును నిర్మించారు అయితే సాగునీరు నీటిమట్ట దేవుడు ఎరుగు తాగునీరైన అందించండి మహా ప్రభో అని పలుమార్లు అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు గగ్గోలు పెట్టారు అయినా పట్టించుకున్న పాపాన పోలేదు ప్రాజెక్టు నుంచి అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు కలకడ కెవిపల్లి కలికిరి మండలాలకు తాగునీటి కోసం పైపులైన్లు ఏర్పాటు చేసి లిఫ్ట్ సిస్టం ద్వారా నీటిని తీసుకెళ్లారు కలకడ మండలం సరిహద్దు ప్రాంతానికి ఆనుకుని ఉన్న సంబేపల్లి మండలం ఎస్ సోమవారం పంచాయతీ దేవళంపేటలో నుంచి కలికిరి మండలానికి పైప్లైన్ ద్వారా నీరు వెళ్తుంది అక్కడ గ్రామస్తులు సాగునీరు లేక అనేక ఇబ్బందులు మిగతా 2లో



## ఈత పండ్లకు వెళ్లి దారితప్పిన వ్యక్తులు

# గంటల్లో ఛేదించిన అధికారులు

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి టౌన్ బ్రాహ్మణ వీధికిచెందిన వ్యక్తులు దాదాపు 20 సంవత్సరాల నుండి ఈత పండ్లకు వెళ్లి అవి తెచ్చుకుని అమ్మి జీవనం సాగిస్తూ ఉండేవారు నిన్నటి దినమున వారు ఈత పండ్లకు వెళ్లి కొండల మధ్యలోకి వెళ్లడం వల్ల దారి తెలియక రాత్రిపూట వారు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందడం జరిగింది వెంటనే విషయం అధికారులకు తెలియడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సి ఐవెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎస్సై నవీన్ బాబుఫారెస్ట్ రేంజర్ ధీరజ్ తక్షణమే స్పందించి రాత్రి పూట రెండు గంటల వరకు శోధించి తిరిగి ఉదయం 5 గంటల నుండి పోలీస్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అడవిని క్షుణ్ణంగా గాలించి దారి తప్పిన వ్యక్తులను తిరిగి తీసుకురావడంతో మండల వ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయి ముఖ్యంగా పోలీస్ శాఖ వారు విధి నిర్వహణలో ఎక్కడ కూడా హలసత్వం ప్రదర్శించడం లేదు సీఐ వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరిస్తూ సమస్య ఉంది అంటే పరిష్కరించేంతవరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నారు పూర్తిగా శాంతి. భద్రతలుచిట్వేలు మండలంలో అదుపులో ఉన్నాయి. ఫారెస్ట్ రేంజర్ ధీరజ్ చిట్వేలి మండలానికి వచ్చిన తర్వాత అటవీ శాఖలో ప్రక్షాళన చేసి వేసవికాలంలో భారీ స్థాయిలో అడవులు కాలిపోవడం సహజంగా జరుగుతూ ఉండేది కానీ ఆయన ముందుచూపు తీసుకున్న చర్యలు ఆ శాఖ పనితీరు కూడా అద్భుతంగా ఉందని ప్రజలు కొనియాడుతున్నారు ఏది ఏమైనప్పటికీ మండల వ్యాప్తంగా చర్చ అంశ నియ మైనా ఈ సమస్య తెల్లవారేసరికే అధికారులు పరిష్కారం కనుగొనడంతో మండలం లోని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు పోలీస్,. ఫారెస్ట్ శాఖల పనితీరు అద్భుతమని మిగతా వారికి వారు తీసుకుంటున్న చర్యలు ఆదర్శంగా నిలవాలని ప్రజలు తెలియజేస్తున్నారు.



# కరెంటు షాక్ కొట్టి జేఎల్ ఏంకు తీవ్రగాయాలు

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్:** విద్యుత్ లైనుకు మరమ్మతు పనులు చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టి జేఎల్ఎం పోలుపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శనివారం బి కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నిమ్మనపల్లె మండలం, చాకిబండకు చెందిన బాలకృష్ణ(29) పిటిఎం మండలం, కందుకూరు సచివాలయంలో జేఎల్ఎంగా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా బి.కొత్తకోట వద్ద 33 కేవి విద్యుత్ లైను పై మరమ్మతు పనులు చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టి, బాలకృష్ణ కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని సహచరులు స్థానిక బికోత్తకోటలో చికిత్స లు అందించి, అక్కడి నుంచి మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు రుయాకు రెఫర్ చేయగా అతన్ని బెంగళూరుకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



## రైలు క్రింద పడి ఏఎస్ఐ మృతి



**సిద్ధవటం, మేజర్ న్యూస్:** కడప చెన్నై జాతీయ రహదారి కోతుల తూము సమీప ప్రాంతంలో రైలు కిందపడి ఏఎస్ఐ మృతి చెందాడు. మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కోతుల తూము కనుమలోపల్లి గ్రామ సమీపాన కడప పోలీస్ కంట్రోల్ రూమ్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ పురుషోత్తం నాయక్ (53)శనివారం ఉదయం 6,35 గం, రైలు క్రింద పడిమృతి చెందడంతో రైల్వే పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని శవ పంచనామా నిమిత్తం కడప రిమ్స్ తరలించారు కడప రైల్వే ఇంచార్జ్ ఎస్సై సునీల్ కుమార్ మాట్లాడుతూ రైలు కింద పడిన వ్యక్తిని గమనించిన కో పైలట్ సమాచారం అందించగా జరిగిన ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కడప రిమ్స్ తరలించి జరిగిన ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిద్ధవటం పోలీసులు**

ఎస్ ఐ పురుషోత్తం నాయక్ ఉమ్మడి కడప జిల్లాలో రాయచోటి, లక్కిరెడ్డిపల్లి వేంపల్లి, తదితర మండలాల్లో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని సిద్ధవటం పోలీసులు తెలిపారు.

## నేటి నుండి రేషన్ షాపుల వద్దే బియ్యం పంపిణీ



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ ఒకటవ తేదీ నుండి రేషన్ షాపుల వద్దనే బియ్యం పంపిణీ జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ రేషన్ షాపుల వద్దకు వెళ్లి బియ్యం తీసుకోవాలని తాసిల్దార్ మోహన్ కృష్ణ తెలియజేశారు కోడూరు ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ శ్రీనివాసులతో కలిసి ఆయన మాట్లాడారు బియ్యం తీసుకోలేని పరిస్థితుల్లో ఎవరైనా వికలాంగులు, 65 ఏళ్ల పైబడిన వారు రేషన్ షాప్ కు దగ్గరికి రాలేని సిబ్బంది ఉంటే కచ్చితంగా మా సిబ్బంది వచ్చి ఇంటి దగ్గరనే రేషన్ పంపిణీ జరుగుతుందన్నారు కార్యక్రమాన్ని సమర్థవంతంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా కాకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన డీలర్లను కోరారు ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ఎప్పుడైనా మీ రేషన్ షాప్ దగ్గరికి వెళ్లి మీరు బియ్యం తీసుకోవచ్చని కచ్చితంగా ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు డీలర్లు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు అన్ని రేషన్ షాపు దగ్గర మంచినీటి సదుపాయం కల్పించాలని కోరారు ఎలాంటి కంప్లైంట్ వచ్చిన కఠినమైన చర్యలు ఉంటాయని కచ్చితంగా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తాసిల్దార్ ఇన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ అందరూ కూడా పర్యవేక్షణ చేస్తారని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుంది కాబట్టి అలసత్వం ఎవరూ కూడా ప్రదర్శించకుండా ప్రజలకు బియ్యం పంపిణీ జరిగేటట్లు చూడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మల్లురమ్మ గుడిలో మహాభారత యజ్ఞం

**చిన్నమండెం మేజర్ న్యూస్:** మండలంలోని మల్లూరు కొత్తపల్లి గ్రామాల మధ్య వెలిసిన ముల్లురమ్మ గుడి యందు మహాభారత యజ్ఞం ఘనంగా జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు శనివారం మహాభారత 18 పర్వాల్లో భాగంగా అర్జునుడు తప్పమాను ఎక్కి ఘట్టం ఘనంగా జరిగినట్లు వారు తెలిపారు ఈ తపస్మానం ఘటనలో అర్జునుడిగా చలపతి పార్వతి వేషంలో సాయి మరియు ఈశ్వరుని వేషములో రెడ్డప్ప ముగ్గురు తపస్సుమాను ఘట్టాన్ని మల్లూరు కొత్తపల్లి వండాడి దేవగుడిపల్లి చాకిబండ గ్రామ ప్రజలు అతి వైభవంగా పాల్గొని తొలగించారు సంతానములేనటువంటివారు ఈ తప్పమాను ఎక్కువ సమయంలో పిల్లల కోసం వరపడటం జరిగింది అర్జునుడు తప్పమాను ఎక్కి ఆ జోలిలో ఉన్నటువంటి పండ్లు పలహారాలు వంటివి ప్రజలపై చల్లడంతో వాటిని చేతలతో పట్టుకుంటే వాటిని తినడం వల్ల మంచి కలుగుతుందని భావించి తపస్సు టవర్లు ఓనీలు చేతులు చాంచటం లాంటివి చేయడంతో అర్జునుడు వేసినటువంటి పండ్లు పొలాలు అందుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం, మేజర్న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని లిరాష్ట్ర రవాణా,యువజన,క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలి పేర్కొన్నారు. శనివారం రోజు లిరాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్న వివిధ శాఖల అధికారులు పేదల సమస్యలను సీరియస్గా తీసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

## మార్కెట్ యార్డ్ వద్ద దుర్గందం, ప్రభలనన్న వ్యాధులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం లోని మైసూరా వారిపల్లి పరిధిలో రాజానగర్ ఉన్న మార్కెట్ యార్డ్ లో అత్యంత దుర్గందం వెదజల్లుతున్నదని వ్యాపారస్తులు యజమానులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షాలకు మూత్ర విసర్జన, మల విసర్జన బహిరంగంగా చేస్తున్నారు. ఈ ప్రాంతంలో అత్యంత దారుణంగా ఉందని దుర్వాసన వెదజల్లుతున్నదని వ్యాపారస్తులు పేర్కొన్నారు. ప్రస్తుతం మామిడికాయల వ్యాపారానికి బయట ప్రాంతాల నుండి విరివిగా వ్యాపారస్తులు వస్తుండడంతో ఈ ప్రాంతంలో త్వరగా వ్యాధులు కరోనా కూడా వచ్చే పరిస్థితులు మెండుగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం కోట్లాది రూపాయలు వ్యాపారం జరిగే ఈ ప్రాంతంలో మరుగుదొడ్లు లేకపోవడం విశేషం. అయితే కుళ్ళిన మామిడికాయలు పండ్లు విచ్చలవిడిగా పారవేయడం దుర్వాసన కూడా వెదజల్లుతున్నదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత పంచాయతీ, ప్రభుత్వాధికారులు చోరవ చూపి మరుగుదొడ్ల నిర్మించి ఈ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

## పింఛన్ల పంపిణీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**పథకం ద్వారా అర్హులైన వారందరికీ ప్రతినెల రూ.4000 రూపాయలు పింఛన్ అందజేస్తున్నారని చెప్పారు. ఇందులో ఒక రూపాయి తక్కువ ఇచ్చిన వెంటనే అధికారులకు లబ్ధిదారులు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. రేపు ఆదివారం సెలవు దినం కాబట్టి ఒకరోజు ముందే 31వ తేదీన ఈరోజు పింఛన్లు లబ్ధిదారులు అందరికీ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ఎలా జరుగుతుందో చూసేందుకు మీ గ్రామానికి ఆకస్మికంగా వచ్చానని ల బ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, తహసిల్దారు పీర్ మున్ని, పంచాయతీ కార్యదర్శి చలపతి, పింఛన్లు పంపిణీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా జరికోన ప్రాజెక్ట్

**(మొదటి పేజీ తరువాయి)**పడుతున్నారు పలుమార్లు నాయకులు ప్రజలు అధికారులకు చెప్పుకొని వినతి పత్రాలు అందజేసిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని ప్రజలు చెబుతున్నారు ఎస్ సోమవారం గ్రామంలో ఇప్పటికే అధికారులు 10 బోర్ల వరకు వేశారు చుక్కనీరు కూడా పడలేదు ఇప్పటికీ ఆ ఊరికి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు కూటమి ప్రభుత్వంలోనైనా మా గ్రామానికి నీటి సమస్య తీరుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు కాలువల కోసం వైకాపా ప్రభుత్వం రూ 50 లక్షలు నిధులు మంజూరు చేసింది పనులు తప్పించుకున్న గుత్తేదారు కాల్వ పనులు రెండు కిలోమీటర్ల వరకు చేసి బిల్లులు రాకపోవడంతో వదిలేసి వెళ్లిపోయాడు దీంతో కాలువల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి.

ప్రస్తుత ప్రభుత్వం స్పందించి సంబేపల్లి చిన్నమండెం మండలాలకు తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## 2వ తేది నుండి బాలికల జూనియర్ కళాశాలలో తరగతులు ప్రారంభం

**- విద్యార్థినులు తప్పనిసరిగా తరగతులకు హాజరుకావాలి**

**- కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జూన్ 2వ తేది నుండి మదనపల్లి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులు ప్రారంభమవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కళాశాలకు వచ్చే విద్యార్థినుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తోందన్నారు. ఇది వరకే నోట్ బుక్స్,టెక్ట్స్ బుక్స్ ఇవ్వడం జరిగిందన్నారు. రికార్డులు,కిట్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సోమవారం కళాశాలకు హాజరయ్యే వారు మాత్రమే లిస్టులో ఉంటారని,అధ్యాపక బృందం విద్యార్థినులకు ఫోన్ చేస్తూ వున్నారని వివరించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు,ఇంటర్లో బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడానికి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఎంపీసీ, బైపిసి, సిఈసి, హెచ్.ఈ.సి, ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇంటర్మీడియట్ -2025 ఫలితాలల్లో తమ కళాశాల విద్యార్థినులు జిల్లాస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారని గుర్తుచేశారు. విద్యార్థినుల తల్లిదండ్రులు బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, కళాశాలలో సౌకర్యాలను,అధ్యాపక బృందం వివరాలు తెలుసుకొని అడ్మిషన్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.



## పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం

**- టిడిపి నాయకులు మోడెం సిద్ధప్ప,రామిశెట్టి రెడ్డి కేశవ కితాబు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సామాజిక పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి) కుమారుడు యువనాయకుడు రామిశెట్టి రెడ్డి కేశవ కితాబునిచ్చారు. శనివారం ఉదయం నీరుగట్టువారిపల్లిలోని 33వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. తన అనుభవంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వృద్ధాప్య పింఛన్లు రూ.4 వేలు,దివ్యాంగుల పింఛన్లు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనేనన్నారు. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లతో అవ్వతాతలు, వితంతువులు, దివ్యాంగులు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపు కలిగిన నేత అని,ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,స్థానిక టిడిపి నాయకులు సురేష్,చౌడప్ప,గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## కొత్త మాధవరంలో పెన్షన్ల పంపిణీ



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందించడం జరుగుతుందని ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు ఒకటవ తేదీ ఆదివారం సెలవు రోజు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం 31వ తేదీ శనివారం పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నామన్నారు దాదాపు 100 శాతం పూర్తి ఏ విధంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయంలో పూజా భజన కార్యక్రమాలు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి భజన మండలి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాల భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లా భజన మండలి జిల్లా అధ్యక్షుడు సాంబశివ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది స్వామివారి సన్నిధిలో శ్రీరాముని కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి భక్తినీ చాటుకున్నారు ఈ భజన కార్యక్రమానికి భజన మండలి కార్యకర్తలు కడప నాగయ్య, సాలాబాద్ అచ్చమ్మ, నరసింహులు, హార్మోనిస్ సుబ్బరాయుడు, మునియ్య, కాటయ్య పాల్గొన్నారు.

## ఊరి మధ్యలో మురుగునీటి గుంత

**-పట్టించుకోని అధికారులు -ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**సంబేపల్లి మేజర్ న్యూస్:**మండల కేంద్రంలోని పాండురాజుల బండమీద పూరి నడిబొడ్డున మురుగునీటి గుంత ఉంది ఈ గుంతలో లార్వా దోమలు విపరీతంగా అభివృద్ధి చెందడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది ప్రభుత్వాలు మారుతున్న అక్కడ నివసించే ప్రజల గోడు మాత్రం మారడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు ఊరి మధ్యలో ఉన్న మురుగునీటి గుంతను పుడ్పించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపిన ఎటువంటి ఫలితం లేదని చెబుతున్నారు చిన్నపాటి వర్షం పడిన నీరు మొత్తం ఆ మురుగునీటి గుంతలో కి వెళుంది దీంతో నీరు తగ్గకుండా నిండుకుండలా ఉంది దీంతోపాటు వీధుల్లో కూడా మురుగునీరు మారుతుంది ప్రజలు బయటకు వెళ్లాలంటే అడుసు తొక్కాల్సిన పరిస్థితి నెలకొందని తెలియజేశారు ప్రజలు రోగాల బారిన పడకముందే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రాయచోటిలో వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ల ఆవిష్కరణ

**- హాజరైన మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ మండిపడ్డారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి వైసిపి కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం గోడపత్రికలను పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,రాజంపేట పార్లమెంటు పరిశీలకులు సురేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వైసిపి నాయకులతో కలిసి నిస్సార్ అహమ్మద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ ఏడాది అవుతోందన్నారు.మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయకుండా ఒక దుర్మార్గమైన పాలనను సాగిస్తున్నారని ఆరోపించారు.ఈ వంచనను ప్రశ్నిస్తూ వైఎస్సార్సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కళ్లు తెరిపిస్తామని అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అరాచక విధానాలను పరిచయం చేసిందన్నారు.ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా,అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదన్నారు.ఈ సమావేశంలో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## రేషన్ డీలర్లు పారదర్శకంగా సరుకులను పంపిణీ చేయాలి : తహసిల్దార్



**పీలేరు మేజర్ న్యూస్:** నేటి నుండి రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన మేరకు రేషన్ షాపులలో ఉండాలని తాసిల్దార్ భీమేశ్వరరావు శనివారం తెలిపారు. గత ప్రభుత్వం వాహనాల ద్వారా నిత్యవసర సరుకులను వారి ఇండ్ల వద్దకే పంపిణీ చేశారని ప్రస్తుత ప్రభుత్వం డీలర్లకు పనిభారం తగ్గించిందని ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపుల్లో ఉండి ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని వృద్ధులకు వికలాంగులకు వారి ఇంటి వద్ద కే వెళ్లి ఇవ్వాలని బియ్యం జొన్నలు మాత్రం ఉచితంగా ఇవ్వాలని చక్కెర అరకిలో 17 రూపాయలు, అంత్యోదయ కార్డుదారులకు అరకిలో 13.50 రూపాయలకు ఇవ్వాలని ఆయన తెలిపారు. ప్రతి డీలరు రేషన్ షాపు ముందర అన్ని వివరాలతో ఉన్న సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని అందులో డీలర్ ఫోటో, షాపు నెంబరు, సెల్ ఫోన్ నెంబర్ పెట్టాలని కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టరాదని త్రాగునీరు ఉంచాలని కార్డుదారుడు తనకు అందుబాటులో ఉన్న రేషన్ షాపుకు వెళ్లి సరుకులు తీసుకోవచ్చని కార్డు ఉన్న షాపుకే వెళ్లి తీసుకోవాల్సిన అవసరం లేదని ప్రతి షాపుకు ఆకస్మిక తనిఖీలు ఉంటాయని ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని భీమేశ్వరరావు తెలిపారు. కార్డుదారులు రేషన్ షాపులో ఇబ్బందులకు గురైనచో 9491077065 కు ఫోన్ చేయాలని భీమేశ్వరరావు తెలిపారు.

## ఆదర్శ అధ్యాపకుడు జామకాయల కృష్ణమూర్తి... పదవీ విరమణ మహోత్సవంలో

**వాల్మీకి పురం మేజర్ న్యూస్:**ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా, అనంతరం ఫుల్ అడిషనల్ చార్జ్ ప్రిన్సిపల్‌గా వాల్మీకిపురం, పుంగనూరు పట్టణాలలో బాధ్యతలు నిర్వహించిన జామకాయల కృష్ణమూర్తి 28 సంవత్సరాల సుదీర్ఘ సేవానంతరం మే 31, 2025న పదవీ విరమణ చేయగా, శనివారం స్థానిక కళాశాలలో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు."కృష్ణమూర్తి గారు విద్యార్థుల పట్ల అపారమైన అనురాగం కలిగిన అధ్యాపకులు. ఆయన చూపిన నైతిక విలువలు, పాఠబోధనలో ప్రామాణికత విద్యావేత్తలందరికీ ఆదర్శంగా నిలుస్తాయి" అని కొనియాడారు.ఈ సందర్భంగా జామకాయల కృష్ణమూర్తి దంపతులు జూనియర్ లెక్చరర్ రమాదేవితో కలిసి శాలువా కప్పి, పూలహారాలు వేసి ఘనంగా సన్మానించబడ్డారు. కుమారుడు జీవన్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన జామకాయల కృష్ణమూర్తి "నా శేషజీవితాన్ని మానవతా సంస్థ, షిర్డీ సాయి సంస్థ, సాయి నారాయణ అన్నదాన సేవా సమితి వంటి సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలకు అంకితం చేస్తాను" అని తెలియజేశారు. సీనియర్ వైసిపి నాయకులు చింతల వివేకా నంద రెడ్డి, మాజీ సైనికుడు మదన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేంద్రచారి, కళాశాల అధ్యాప కులు, విద్యార్థులు, సంఘ నాయకులు, కృష్ణమూర్తి మిత్రులు, బంధువులు, శ్రేయోభి లాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ మహోత్సవం జామకాయల కృష్ణమూర్తిగారి జీవితంలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.



## వెలుగు సంస్థలో అహల్యా బాయి హెూల్కర్ జయంతి వేడుకలు

**- హాజరైన బీజేపీ మహిళా మోర్చా స్టేట్ కన్వీనర్ బాలజ్యోతి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్టనందుగల వెలుగు పాఠశాలలో పవిత్రమూర్తి అహిల్యా బాయి హెూల్కర్ 300వ జయంతి వేడుకలను శనివారం వృద్దులు మరియు చిన్నారుల మధ్య అట్టహాసంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,బీజేపీ మహిళా మోర్చా డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ మరియు స్టేట్ కన్వీనర్ బాలజ్యోతి,ఎస్టీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ పిల్లస్వామి నాయక్,పట్టణ అధ్యక్షులు -1 మఠం కిరణ్ కుమార్ విచ్చేయగా వీరికి వృద్దులు,చిన్నారులు పుష్పాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బాలజ్యోతి మాట్లాడుతూ మహారాణి పుణ్య శ్లోక అహిల్యా బాయి హెూల్కర్ 1725 మే 31వ తేదీన జన్మించారని,ఆమె జీవితం భావితరానికి ఒక స్ఫూర్తి దాయకమన్నారు.ఆమె జీవిత విశేషాలు,ఆమె పాలనా నైపుణ్యం మరియు నాయకత్వం ఆమె సుపరిపాలన మరియు దూరదృష్టి విధానాలు దృఢమైన



పాలనా వంటి అంశాలను చక్కగా వివరించారు.ఎస్టీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ పిల్లస్వామి నాయక్ మాట్లాడుతూ ఇలా వెలుగు సంస్థలో అహిల్యా బాయ్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,ఇటీవల కాలంలో గొప్పగొప్ప సంఘసంస్కర్తలను గుర్తుచేసుకొని,వారు మనకోసం వేసిన బాటలో నడిచి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం కూడా భారత దేశ సంస్కృతికి దేవి అహల్యా బాయి హెూల్కర్ చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమె పేరిట స్త్రీ శక్తీ పురస్కారాన్ని నెలకొల్పారు.ఇండోరులోని విమానాశ్రయానికి దేవి అహిల్యా బాయి హెూల్కర్ విమానాశ్రయంగా నామకరణం చేశారని ఈ సందర్బంగా గుర్తు చేశారు.అనంతరం హెూల్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాలతో నివాళులర్పించి,స్వీట్స్ పంచిపెట్టారు వెలుగు సంస్థలో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన అతిథులకి వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మరియు సిబ్బంది మొమెంటోలను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి, వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,వెలుగు సిబ్బంది,చిన్నారులు మరియు వృద్దులు పాల్గొన్నారు.

# కోవిడ్-19పై జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**– మదనపల్లె నాగేంద్రకు ఆర్టిపిసిఆర్ టెస్ట్ తర్వాతే కోవిడ్-19 నిర్ధారణ – జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కోవిడ్-19పై జిల్లా ప్రజలు ఆందోళన పడవద్దని,దానిని ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉన్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మదనపల్లి పట్టణానికి చెందిన నాగేంద్ర (27)కు కోవిడ్ పాజిటివ్ తేలిందని చెబుతూ వాట్సాప్ గ్రూపుల నందు చక్కర్లు కొడుతున్న ఒక మెసేజ్ పై స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ నాగేంద్రకు ఆర్టిపిసిఆర్ టెస్టింగ్ తరువాతే కోవిడ్-19ను నిర్ధారణ చేయగలుగుతామన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ నాగేంద్ర తనకు జ్వరం కారణంగా ఎర్నాకులంలోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రిలో టైఫాయిడ్,డెంగ్యూ, కోవిడ్, మలేరియా టెస్టులు చేయించుకోగా వైద్యులు కోవిడ్-19 లక్షణాలు ఏవి లేవని నిర్ధారించారు.కానీ జ్వరం ఉండడంతో ఆయన హెూం క్వారంటైన్ చేసుకోవాలని ఎర్నాకులం ఆసుపత్రి వైద్యులు సూచించారని పేర్కొన్నారు.అనంతరం నాగేంద్ర చెల్లెలు నాగేంద్ర రిపోర్టులతో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించగా నాగేంద్రను ఆర్టిపిసిఆర్ టెస్ట్ కొరకు ఆసుపత్రికి తీసుకు రావాలని, ఆర్టిపిసిఆర్ టెస్ట్ తర్వాత మాత్రమే కోవిడ్-19ను నిర్ధారించగలమని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సూచించారని పేర్కొన్నారు. ఒకవేళ ఆర్టిపిసిఆర్ టెస్టులో పాజిటివ్ గా వస్తే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కారంటైన్ చేయిస్తామని వైద్యులు తెలిపారని పేర్కొన్నారు.అయితే శనివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నాగేంద్రతో మాట్లాడగా తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి వెళుతున్నానని,ఆర్టిపిసిఆర్ టెస్టు ద్వారా కోవిడ్ నిర్ధారణ అయితే సిమ్స్ ఆసుపత్రిలోనే క్వారంటైన్ చేయించుకుం టానని అధికారులకు తెలియజేశారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.నాగేంద్ర తన ఇంటికి రానప్పటికీ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యులు నాగేంద్ర ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల వివరాలను తీసుకొని కోవిడ్ ప్రోటోకాల్ ని సూచించి,తగిన చర్యలు చేపట్టినట్లుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కోవిడ్-19పై ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా వైద్య యంత్రాంగం అన్నిరకాలుగా సంసిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# పింఛన్ పంపిణీలో పాల్గొన్న పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక కొత్త బజార్లో వేకువ జామునే పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగా ఒక్కరోజు ముందే పింఛన్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉన్నదని పింఛన్ తీసుకున్న లబ్ధిదారులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు. పింఛన్ దారులు మాట్లాడుతూ ఇంటికి పెద్ద కొడుకులా మాట నిలబెట్టుకోవడంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎవరు సాటి లేరని వాళ్ళ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# బీజేపీ దేశం కోసం పని చేసే పార్టీ : ఘనంగా బీజేపీ పతాక ఆవిష్కరణ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా అప్పయ్య రాజుపేటలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పుల్లంపేట మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రైల్వే కోడూరు నియోజకవర్గ కన్వీనర్ గడ్డం చంగల్‌రాజుముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాతృమూర్తులు పుణ్య శ్లోక అహల్యాబాయ్ హెూల్కర్ 300వ జయంతి వేడుకలను జిల్లా మహిళా మోర్చా అధ్యక్షు రాలు సునీత వర్మ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అరుణ్ కుమార్ రాజు, పంమేష్, చొప్ప రాజారెడ్డి, లగిడి భరత్ కుమార్, శివప్రసాద్ రాజు, సుబ్బరాజు, మౌనికలతో పాటు అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి పార్టీ పతాక ఆవిష్కరణ, అహల్యా బాయ్ హెూల్కర్ జీవిత విశేషాలపైప్రసంగాలు,పార్టీ విజన్ వివరణతో కూడిన ఈ కార్యక్రమం గ్రామస్థుల మధ్య ఎంతో స్పందన లభించింది.





# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భాను గోపాల్ రాజు



**వీరబల్లి,మేజర్ న్యూస్ :** శనివారం వీరబల్లి మండలంలో మట్లి గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు భాను గోపాల్‌రాజుపాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదవారిని ఆదుకోవాలన్నఉద్దేశంతోనెలనెలపింఛన్లు అందజేస్తున్నారు. ఈ పర్యాయం ఒకటవ తారీకు సెలవుకావడంవల్ల లబ్ధిదారులకు అసౌకర్యం లేకుండాపింఛన్లుఒకరోజుముందే అందించడం జరిగింది. ప్రభుత్వంపై ఎంతో భారం పడుతున్నచంద్రబాబునిరుపేదల కోసం అత్యధికంగాపెంచిన ఈ పింఛన్లు విధిగా పంపిణీ చేస్తూ వారందరి ఆదరాభి మానాలను చూరగొంటున్నారని ఆయన తెలియజేశారు. గ్రామ సర్పంచ్ సోమారపు నాగార్జునఆచారి మండల టిడిపి నాయకులు నాగభూషణం నాయుడు,అధికారులుపాల్గొనడం జరిగినది.

# చిన్నారిపై జరిగిన హత్యాచారాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నం : ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో మైలవరంలో ఆరు రోజుల కిందట అభం శుభం తెలియని పసిబిడ్డను కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని కోరారు రైల్వే కోడూరు జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.కడప జిల్లాలో ఇటీవల అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై జరిగిన హత్యాచారాన్ని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని రైల్వే కోడూరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తెలియజేశారు. ఈమేరకు జనసేన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ చిన్నారి మృతికి కారణమైన దోషులను కఠినంగా శించాలని, అధికారులు, పోలీసు యంత్రాంగం ఇలాంటి తప్పులు చెయ్యాలంటే బయపడేలా కొన్ని దేశాల్లో ఉన్నట్లు బహిరంగ శిక్షలు అమలు చెయ్యాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్లలకు సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు తెలియజేసి వారిని చైతన్యవంతం చెయ్యాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహరించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.వారి కుటుంబానికి జనసేన పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ఇలాంటి కేసుల్లో స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేసి తప్పు చెయ్యాలనే ఆలోచన రాకుండా తీర్పులు వెలువరించాలని కోరారు..ప్రతి తల్లితండ్రులు బిడ్డల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, మగపిల్లలను కూడా అత్యంత క్రమశిక్షణగా పెంచాలన్నారు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వరలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి మానవ మృగాలను వెంటనే శిక్షించాలని,వీరికి పడేశిక్ష ఇలాంటి ఆలోచన వచ్చే మిగతా వారికి గుణపాఠం లా ఉండాలన్నారు.. మైసూరివారిపల్లి సర్పంచ్ సంయుక్త మాట్లాడుతూ జనసేన ముఖ్య ఉద్దేశం మహిళల సంరక్షణ అని, అదేవిధంగా ఎంతసేపూ ఆడపిల్లలను భద్రంగా చూసుకోవడమే కాకుండా తమ ఇంటిలోని మగపిల్లలకు ఆడపిల్లలతో ఎలా ఉండాలో నేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పగడాల వరలక్ష్మి, కారుమంచి సంయుక్త, కటికం నాగేంద్ర, ఆలం రమేష్, మంగారపు నరిసింహులు, ముద్దపోలు రామసుబ్బయ్య , పసుపులేటి వెంకటరమణ, కొండేటి రమణ,సింగమల రామ్మూర్తి, గుగ్గిల్ల సుబ్బరాయుడు, కొండేటి శ్రీధర్,సాదు కిషోర్, తాతంశెట్టి నరసింహ ప్రసాద్, యద్దల అనంతరాయులు, లవలూరి చరణ్, గంటా రాజా, బంకాపూరి శివ మరియు జనసెన నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం

### రైల్వే కోడూరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి సీ.ఎం సహాయనిధి చెక్కులను స్వయంగా వారి నివాసాలకే వెళ్లి పంపిణీ చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది.పుల్లంపేట మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ.4,82,952 మంజూరు చేశారు. లబ్ధిదారుల వివరాలు కుప్పాల నికిత తల్లి రాజేశ్వరి, పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి పంచాయతీ, ఎగువరెడ్డి పల్లి గ్రామంరూ 3,06,702బుగ్గల వెంకటసుబ్బారెడ్డి ,పుల్లంపేట మం దలం అనంత సముద్రం పంచాయతీ, పుల్లారెడ్డి పల్లి గ్రా. రూ.55,000సిద్ధవటం సీతమ్మ పుల్లంపేట మండలంవత్తలూరు రూ.36,250 షేక్ సహిన,పుల్లంపేట పట్టణం రూ.85,000 మొత్తం రూపాయలు చెక్ రూపంలో బాధితులను స్వయంగా పరామర్శించి వారి నివాసాలలోనే అందజేశారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆశతో పాటు బలాన్నిస్తోంది. మరిన్ని సేవలతో ముందుకు సాగుతాం అని పేర్కొన్నారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఎదురైనపుడు వారి వెంటే నిలబడటం మన బాధ్యత. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ చిన్న సహాయంతో బాధితులకు ధైర్యం కలగాలని కోరుకుంటున్నాం. వారు త్వరగాకోలుకోవాలి అని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్‌నాయుడు,ముద్దా సుభాష్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, కుప్పాల మల్లికార్జున,కొండేటి చెంగయ్య,సింగం ఆదినారాయణ రెడ్డి, సౌభాగ్యవతి కూటమి నేతలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పుల్లంపేట మండల అభివృద్ధికి కీలక నిర్ణయం





**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి పుల్లంపేటలో పర్యటించి శిథిలావస్థలో ఉన్న హాస్పిటల్, ఫారెస్ట్, రెవిన్యూ శాఖల పాత భవనాలన పరిశీలించి వీటిని తొలగించి వీటి స్థానంలో పట్టణ అభివృద్ధి దిశగా ఆ స్థలాన్ని ప్రజాప్రయోజనాలకు ఉపయోగించుకునేవిధంగా చర్యలు తీసుకోవాలి అనే ఆలోచనలతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గెస్ట్ హౌస్,లేదా ఇతర ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టే అవకాశాలపై కూడా అధికారులతో ఫోన్‌లో చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. పాత భవనాల భద్రతల విషయంలో ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాటిని తొలగించేందుకు ప్రణాళిక రూపొందించాలని కోరారు.ఈ సందర్భంగా పుల్లంపేట పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల ప్రాధాన్యతపై ముక్కా రూపానంద రెడ్డి చర్చించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కు.డా ద్వారా అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మాజీ అధ్యక్షులు కేసినేని నారాయణ నాయుడు, సింగం ఆదినారాయణ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పెరియవరం శంకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, సౌభాగ్యవతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటిలో వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ల ఆవిష్కరణ

### – మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ మండిపడ్డారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి వైసిపి కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం గోడపత్రికలను పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,రాజంపేట పార్లమెంటు పరిశీలకులు సురేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వైసిపి నాయకులతో కలిసి నిస్సార్ అహమ్మద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగానిస్సార్అహమ్మద్మాట్లాడుతూకూటమి ప్రభుత్వం మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ ఏడాది అవుతోందన్నారు. మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయకుండా ఒక దుర్మార్గమైన పాలనను సాగిస్తున్నారని ఆరోపించారు.ఈ వంచనను ప్రశ్నిస్తూ వైఎస్సార్సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకళ్లుతెరిపిస్తామనిఅన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అరాచక విధానాలను పరిచయం చేసిందన్నారు.ఒక్క ఎన్నికల హామీని కూడాపూర్తిగాఅమలుచేయకుండా,అడ్డంగాప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదన్నారు.ఈ సమావేశంలో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. వెన్నపోటు దినం నిరసన కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం

- సుమారు 1000 మందికి పైగా హాజరు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమం
- యోగ అనేది రోజువారీలో భాగం కావాలి
- యోగాంధ్రలో కలెక్టర్ వెల్లడి



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సౌందర్య వల్లి సమేత శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయం నందు యోగాంధ్ర కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా కలెక్టర్‌శ్రీధర్‌చామకూరిపాల్గొన్నారు. సుమారు1000 మందికి పైగా యోగ కార్యక్రమం నందు పాల్గొన్నారు. యోగ ప్రారంభంలో పాఠశాల విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలుఅలరించారు. కలెక్టర్ చేతుల మీదుగా జ్యోతి ప్రజలను చేసి యోగ కార్యక్రమాన్ని ప్రారంభించారు.యోగావలన కలిగే ప్రయోజనాలు అవి చేయడం ద్వారా శరీరానికి మానసిక ప్రశాంతత గురించి వివరిస్తూ యోగా గురు పాల్గొన్న ప్రతి ఒక్కరి చేత ఆసనాలను వేయించడం జరిగింది. మండల అధికారులుఎంపీడీవో, తహసిల్దార్ ఏర్పాటులు చక్కగా చేశారని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధికారులు,జాయింట్‌కలెక్టర్‌ఆదర్శ్, రాజంపేట అసిస్టెంట్ ఎస్పీ మనోజ్ రాంనాథ్ హెగ్డే, పిఆర్ఓ పురుషోత్తం, రాజంపేట రూరల్ సి ఐ రమణ, మండల అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు పెన్షన్లు,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### – ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని షాజహాన్ బాషా స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శనివారం లబ్ధిదారులకు పెన్షన్లను ఎమ్మెల్యే షాజహాన్ బాషా పంపిణి చేశారు. జూన్ నెల 1వ తేది ఆదివారం రావడంతో మే నెల చివరి రోజు 31వ తేదీనే వృద్ధులకు ,వికలాంగులకు, వితంతువులకు పించన్లు అందజేయడం జరిగిందన్నారు.మదనపల్లి పట్టణం బాబు కాలనీ నందు బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా లక్ష పదివేల రూపాయల చెక్కును శాసనసభ్యులు షాజహాన్ బాషా అందజేశారు.అలాగే ఈశ్వరమ్మ కాలనీలో గలబాధితులకు సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు,డి.రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి,రెడ్డి రాయల్, కార్యకర్తలు, లబ్ధిదారులు,ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా సకాలంలో పింఛన్దారులకుపెన్షన్‌పంపిణీచేయడంకూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఒకటవ తేదీ ఆదివారం రావడంతో 31వ తేదీనే పెన్షన్ పంపిణీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు.అర్హత కలిగిన లబ్ధిదారులందరికి పింఛన్ అందించే బాధ్యతకూటమిప్రభుత్వందేనని పేర్కొన్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందిన వారి కుటుంబాలను ఆదుకునే లక్ష్యంతో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆ కుటుంబాలకు తిరిగి ఖర్చు చేసిన మొత్తాన్ని చెక్కురూపంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు.అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు,అభివృద్ధి ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని చెప్పారు.



# వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంపై కౌన్సిలర్ల ఆక్షేపణ

- ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని ఆవేదన - రసాభాసాగా సాగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : ప్రజలకు ఇంటి వద్దే సేవలు అందించేందుకు ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని 19వ వార్డు కౌన్సిలర్ బీఏ ఖాజా ఆరోపించారు. ఎనిమిది నెలలుగా సచివాలయ భవనాలకు అద్దె చెల్లించకపోవడమని ఇందుకు నిదర్శనమని కౌన్సిల్ సమావేశంలో నిలదీశారు.శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు చైర్ పర్సన్ మనూజ రెడ్డి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తమ వార్డులో జరుగుతున్న వివక్షపై గళం విప్పారు.ముందుగా 16వ వార్డు కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ తమ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టడంలో వివక్ష జరుగుతోందని తద్వారా తమను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు నిరసనగా తాను సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు చెప్పి వెళ్లిపోయారు.అనంతరం 33వ వార్డు కౌన్సిలర్ రమణ మాట్లాడుతూ తమ వార్డులో ఇంతవరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని నిలదీశారు.ఎందుకు సమాధానంగా కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ ఇటీవల జరిగిన కొన్ని కాంట్రాక్టు పనులకు బిల్లులు పెండింగులో ఉండడంతో మిగతా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని అందువల్ల ఆలస్యమవుతుందని త్వరలో అక్కడ కూడా అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు.19 వార్డు కౌన్సిలర్ ఖాజా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు సేవలను సులభతరం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు.అప్పుడు సచివాలయంలో పది మంది ఉద్యోగులు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలు అందించారన్నారు.అయితే నేడు సచివాల యాలు కేవలం బిల్లు కలెక్టరుగా మారారే తప్ప ప్రజలకు ఎలాంటి పథకాలు అందడం లేదని ఆరోపించారు. మదనపల్లె మున్సిపాలిటీలో 42 సచివాలయాలు ఉండగా అందులో 27 సచివాలయాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తు న్నారని అయితే వాటికి 8 నెలలుగా అద్దె చెల్లించకపో వడంతో ఆ భవన నిర్వాహకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలోనే శాస్త్రి వీధిలోని సచివాలయంకు నాలుగు నెలల క్రితం తాళాలు వేయడం జరిగిందన్నారు. కేవలం సచివాలయాల్లో ఉద్యోగస్తులను పన్నులు కట్టించుకోవడానికి వినియోగిస్తున్నారు తప్ప ప్రజలకు సేవ అందించడంలో వెనుకబడిందని ఆరోపిం చారు. ఇందుకు కమిషనర్ బదులిస్తూ సిఎఫ్ఎంఎస్ వల్ల సచివాలయ భవనాలకు అద్దెలు పెండింగులో పడ్డాయని త్వరలోనే వాటిని చెల్లిస్తామని తెలిపారు.మిగతా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇటీవల బహుదా కాలువ,డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రతకు సాధారణ నిధుల కింద రూ.40 లక్షలు కేటాయించడంపై నిలదీశారు.దీనిని సభ ఆమోదించిన తర్వాతే ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.పారిశుధ్య కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు అందకపోవడంపై ప్రశ్నించారు.వెంటనే వారికి జీతాలు చెల్లించాలని తెలిపారు.వారపు సంతలో రెండు నెలలుగా అక్రమ వసూళ్లు జరిగాయని,అక్రమ షెడ్లు,కరెంటు మీటర్లు ఉన్నాయని వీటిని నియంత్రించాలని పేర్కొన్నారు.వాటిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారిని హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆగ్రహం




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : కడప జిల్లా మైలవరంలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజ నేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైలవరంలో అరురోజుల క్రితం అభం శు భం తెలియని చిన్నారిపై మానవమృగం దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన కడప,అన్నమయ్య జిల్లాల్లో కలకలం రేపింది.ఈ నేపథ్యంలో మదనపల్లి నియో జవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో శని వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ చిన్నారి మరణానికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.ఇలాంటి ఘోరా లకు పాల్పడే వారు పోలీసులు, అధికారులను చూస్తే భయపడే స్థాయిలో చర్యలు తీసుకోవాలని,అవసరమైతే కొన్ని దేశాల్లో ఉన్నట్లు బహిరంగ శిక్షణ మలుపరిగణనలోకి తీసుకోవాలన్నారు. అంతేకాకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు.ఈ సంఘటనలో బాధిత కుటుంబానికిజనసేన పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుంద్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాయిని జగదీష్,లీలాకర్, గురుప్రసాద్,కుమార్, అర్జున,హాసిని,చందు, వెంకటేష్, మంజునాథ్, నవాజ్, హర్ష,సోను, పునీత్ చౌదరి,సత్య,తదితరులు పాల్గొన్నారు.

# మానవ శరీరాన్ని పొగాకు నాశనం చేస్తుంది

- మిట్స్ కళాశాలలో ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం




**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు శనివారం ప్రపంచ పొగాకు రహిత దినోత్సవాన్ని ఎన్.ఎస్.ఎస్ మరియు ఎన్.సి.సి వారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం విద్యార్థులు,అధ్యాపకులు సమాజంలో పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడం ముఖ్యమని ఆయన అన్నారు.జీవనశైలి ఎంపికలను తెలుసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఆరోగ్యకరమైన జీవనానికి రాయబారులుగా మారాలని పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండేలా వారి సహచరులను కుటుంబ సభ్యులను ప్రభావితం చేయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు.యువత మార్పుకు మార్గదర్శకులని పొగాకు రహిత తరం ఆరోగ్యకరమైన జీవనానికి నాంది అన్నారు.సిగరెట్ తాగడం, పొగాకు నమలడం,రెండు రూపాలు సమానంగా ప్రాణాంతకమని,ఒకే తేడా ఏమిటంటే ధూమపానం ప్రభావాలు మొత్తం శరీరంపై త్వరగా కనిపిస్తాయని,అయితే పొగలేని పొగాకు నోరు,గొంతు నుండి ప్రారంభించి శరీరాన్ని నెమ్మదిగా నాశనం చేస్తుందన్నారు.పొగాకు ఏ రూపంలో వినియోగించినా అది గుండె,ఊపిరితిత్తులు మరియు శరీరం లోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తుందన్నారు.దానిని వదిలివేయడమే ఉత్తమ పరిష్కారమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్,ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పింఛన్ల పంపిణీ

**కేవీ పల్లి మేజర్ న్యూస్ :** కె.వి పల్లి మండలంలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ పంపిణీ కొనసాగుతుంది. సొరకాయల పేట గ్రామంలో ఎంపీడీవో సుధాకర్ స్వయంగా పంపిణీని పరిశీలించారు. ఒకటో తారీకు రావలసిన పెన్షన్ 31 తారీకు అందుతుండడంతో పెన్షన్ ఇంటి వద్దకే వచ్చి సచివాలయ సిబ్బంది అందిస్తుండడం వృద్ధులు సంతోషపడుతున్నారు. గ్రామస్థాయిలో పెన్షన్లు సక్రమంగా అందుతుందాలేదాఅంటూవృద్ధులను వికలాంగులను ఎంపీడీవో అడిగి తెలుసుకున్నారు.



# వైఎస్సార్సీపీలో యువనాయకుడు ఇర్ఫాన్ షేక్‌కి కీలక బాధ్యతలు

రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా నియామకం - పెద్దిరెడ్డి కుటుంబంతో ఆయనకు సన్నిహిత సంబంధాలు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : వైకాపా రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం, కొత్తిండ్లు సర్పంచ్ ఆసియా బేగం కుమారుడు ఇర్ఫాన్ షేక్ నియమితులయ్యారు.ఈ మేరకు శుక్రవారం పార్టీ అధిష్టానం నియామకపు ఉత్తర్వులు జారీ చేసింది.2013లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఇర్ఫాన్ షేక్ వార్డ్ మెంబరుగా,ప్రస్తుతం సర్పంచుగా పంచాయతీ ప్రజలకు విశేషమైన సేవలు అందించారు.అదేవిధంగా 2024 శాసనసభ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం నిర్విరామ కృషి చేశారు.అంతేకాకుండా రాజకీయాల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన పెద్దిరెడ్డి కుటుంబానికి సన్నిహితంగా ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.పార్టీకి ఆయన చేసిన సేవలను అధిష్టానం గుర్తించి రాష్ట్రస్థాయి బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా శనివారం ఇర్ఫాన్ షేక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైకాపా రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు.ఈ పదవి తనకు అప్పగించినందుకు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, ఇప్పటినుండి యువజన విభాగాన్ని బలోపేతం చేసి 2029లో మదనపల్లె ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మద్, మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

– పనసమాకులపల్లిలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ – హాజరైన కెవికే ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసులు,ఏడీఏ కె.శివ శంకర్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి వారి ఆధ్వర్యంలో మదనపల్లి మండలం, పనసమా కులపల్లె నందు శనివారం వికసిత్ కృషి సంకల్ప అభి యాన్ కార్యక్రమం నిర్వహించారు.కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి సమన్వయకర్త డా కె.మంజుల పర్యవేక్షణలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యకమాన్ని పోన్నూటిపాలెం ఆర్.ఎస్.కె పరిధిలో పనసమాకులపల్లెలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉద్యాన శాస్త్ర వేత్త,కెవికె కలికిరి డా.శ్రీనివాసులు మాట్లాడుతు టమాటా పంటలో వాడే ఎరువులు,పురుగుల మందుల వాడకాన్ని నియంత్రించి సూచించిన మోతాదులో వాడాలన్నారు. రైతులు సూక్ష్మ పోషకాలు వాడకాన్ని టమోటా నాటిన ప్రతి 30,60,90,120 వ రోజులలో లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున పిచికారి చేయాలని తెలిపారు.టమాటా పంటకు ప్రత్యామ్నాయంగా వేరే ఇతర ఉద్యాన పంటలైన వంటి బఠాని,తీగజాతి కూరగాలు బ్రొకోలి, కాలీఫ్లవర్, పూలు వంటి వాటిని వేయడం వల్ల టమాటలో వచ్చె నష్టాలు లేకుండా చూసుకోవచ్చునని తెలిపారు.అనంతరం మదనపల్లి డివిజన్ వ్యవసాయ శాఖ సహయ సంచాల కులు కె.శివ శంకర్ మాట్లాడుతూ బయో పర్టి లైజర్స్ వాడకాన్ని రైతులందరు పాటించడం వల్ల భూమిలో అందుబాటులో ఉన్న మూలకాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. మండల ఉద్యాన శాఖ అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉద్యాన శాఖతో ప్రస్తుతం అమలవుతున్న ప్రభుత్వ పథకాలను వివరించారు.మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాఖ పథకాలను వివరించారు.పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు అందుబాటులోఉన్నాయన్నారు.కలికిరి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల మాట్లాడుతూ టమాటా పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులు వివరించారు.కెవికె కలికిరి వెటర్నరి డాక్టర్ కె.నవీన్ మాట్లాడుతూ పశువుల్లో వచ్చే పొదుగు వావువ్యాప్తినివారణపద్ధతులుగురించి రైతులకు వివరించారు.ఈకార్యక్రమంలో డాక్టర్‌కె.మాధురి,టిడిపి నాయకులుబీదంగురునాథ్‌యాదవ్,జీవి నాయుడు, వ్యవ సాయ,ఉద్యానవనశాఖసహాయకులు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడుసావాసాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలి

– స్కాట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ శకుంతలమ్మ సూచనలు – గ్రంథాలయంలో ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం






**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ,దేశభక్తిని పెంపొందించుకోవాలని స్కాట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ శకుంతలమ్మ పేర్కొన్నారు.వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం మదనపల్లి శాఖా గ్రంథాలయంలో స్కాట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం జరుపుకున్నారు.స్కాట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ శకుంతలమ్మ ముఖ్య అతిథిగా హాజరుకాగా గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి స్వాగతం పలికారు.ఇందులో భాగంగా సమాజంలో విద్యార్థుల యొక్క స్థానం మరియు స్వామి వివేకానందు చికాగో ప్రసంగం గురించి చక్కగా వివరించారు.ఈ సందర్భంగా శకుంతలమ్మ మాట్లాడుతూ విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని,ఉపాధ్యాయులు బోధించే పాఠాలని శ్రద్ధగా విని,తల్లిదండ్రులు సలహాలను స్వీకరించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.చెడు వ్యసనాలు,చెడు సావాసాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.స్వాతంత్ర సమరయోధులు,జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి వేసవిజ్ఞాన శిబిరాన్ని అద్భుతంగా నిర్వహిస్తున్నారని కితాబునిచ్చారు.అనంతరం గ్రంథాలయ అధికారిణి సిబ్బందితో కలిసి శకుంతలమ్మను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎన్టీఆర్ భరోసా అందిన వేళ అవ్వతాతల మోముల్లో వెల్లివిరిసిన ఆనందం

– టిడిపి నాయకులు నాగూర్ వలి హర్షం – 14వ వార్డులో లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిన వేళ,లబ్ధిదారుల్లో ఆనంద హేళ నెలకొందని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు శనివారం ఉదయం 14వ వార్డులో సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా నాగూర్‌వలిమాట్లాడుతూరాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. జూన్1వతేదీఆదివారం రావడంతో ఒకరోజు ముందే పెన్షన్లు అంద జేయడం దేశచరిత్ర లోనే సరికొత్త అధ్యాయ మన్నారు.పెన్షన్ అం దుకున్నతర్వాతఅవ్వ తాతలు, వితంతు వులు, దివ్యాంగుల మొ హాలలో ఆనందం వెల్లివిరు స్తోందన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా నియో జకవర్గంప్రజలశ్రేయస్సుకు అధికప్రాధాన్యత నిస్తున్నారు.ఉదయం నుండి ఆయన పట్టణం లోని వివిధ ప్రాంతాలలో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయడంఆయన నిబద్ధతకునిదర్శన మన్నారు. ఎమ్మెల్యే జహా నేతృత్వంలోనియోజకవర్గఅన్నిరంగాల్లో అభి వృద్ధిపథంలోపయనిస్తోందని కొని యాడారు. ఆయననాయకత్వంలోపనిచేయడం గర్వంగా ఉందని నాగూర్ వలి స్పష్టం చేశారు.



## సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

– యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ పిలుపు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు తగాది రాజశేఖర్ (రాజాబాబు) పిలుపునిచ్చారు.తన భార్య సాయిపల్లవి పుట్టినరోజుని పురస్కరించుకొని బెంగుళూరు నగరం,హెూసకోట వద్దగల విజన్ ఇండియా ఆశ్రమంలోని వృద్ధులు మరియు వికలాంగులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా తగాది రాజశేఖర్ భార్య సాయిపల్లవి మాట్లాడుతూ తన భర్త ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలకు,ఫౌండేషన్ సభ్యుల అందిస్తున్న సహాయ,సహకారాలను అభినందించారు.ముమ్ముందు ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని,ఇందుకు తన సహ కారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు.

## వెన్నుపోటు దినాన్ని వైసీపీ శ్రేణులు జయప్రదం చేయాలి

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి పిలుపు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని జూన్ 4,2024 అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం హామీల అమలులో చేతులెత్తేసిందని,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జూన్ 4వ తేదీన వైకాపా అధినాయకత్వం ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గంలో నిర్వహించ తలపెట్టిన వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా శనివారం మదనపల్లి పట్టణం, బసినికొండ వద్ద గల వైఎస్‌ఆర్సిపి కార్యాలయంలోపార్టీ నాయకులతో కలిసి వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి సర్కార్,ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా పెద్దఎత్తున వైఎస్‌ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి అన్న మయ్య జిల్లా ఉపాధ్యక్షుడు బైసాని చంద్రశేఖర్ రెడ్డి,ఆర్.సి ఈశ్వర్ రెడ్డి,దేవిరెడ్డి పద్మజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

**సిద్ధవటం, మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మం డలంపెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. శనివారం ఉదయం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివరపు మోహన్ రెడ్డి సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి సీనియర్ తెలుగుదేశం నాయకులు పుత్త బాబు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ తెల్లవారుజామునే రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజు ముందుగానే ప్రతి ఇంటి తలుపుతట్టి పింఛన్ పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని,గత ప్రభుత్వం లో వాలంటీర్ల ద్వారా ఒకటవ తేదీ పంపిణీ చేసేందుకు నానా ఇబ్బందులు పడ్డారని,అదే నేడు అధికారులు నాయకులు కలిసి ఒక రోజు ముందు గానే పింఛన్లు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని,సేవ చేయడంలో కూటమినాయకులుఎల్లప్పుడూ ముందుం టారని, మరో సారి పాలన అంటే ఏంటి చంద్ర బాబు నిరూపిస్తున్నారు అని వారు తెలియజేశారు.వెయ్యి రూపారులు పెంచేం దుకు నాలుగు సంవత్సరాలు తీసుకున్న వైసీపీ ఎక్కడ,ఒకే సారి వెయ్యి పెంచి పింఛనుదారులుకు భరోసా ఇస్తున్న కూటమి ప్రభుత్వం ఎక్కడో అని వారు తెలియజేశారు.



## వంగిమళ్లలో 3వ రోజుకు చేరుకున్న శ్రీ యల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు

అమ్మవారికి జొన్నలు, చీర, పాలు, ఆడబిడ్డ సాంగెం సమర్పణ





**వీరబల్లి, మేజర్‌న్యూస్** : వీరబల్లి మండలంవంగిమళ్ళ పెద్దూరులో శ్రీ యల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు శనివారం 3వ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారికి లక్ష్మీనగర్‌కు చెందిన అనిపిరెడ్డి కుటుంబం వారు జొన్నల సాంగెం, కావలిగడ్డకు చెందిన యాదవుల కుటుంబం వారు పాలు సాంగెం, నల్లపర్వ తయ్యగారిపల్లె కు చెందిన పెద్దిరెడ్డిగారి కుటుంబం వారు చీర సాంగెం, నాగిరెడ్డిగారిపల్లె కు చెందిన నాగిరెడ్డిగారికుటుంబం వారు అమ్మవారికి ఆడబిడ్డసాంగెం(వడిబ్యాళ్ళ) ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు. అమ్మవారికి సిద్దుల బోనం పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నిండు జాతర ప్రారంభ మైంది. భక్తులు చేపట్టిన ఊరేగింపులో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జాతర కు వచ్చే భక్తుల కోసం దాతలు అన్నదానం ఏర్పాటు చేశారు.



## జాబ్ మేళాలో 32 మంది ఎంపిక



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక బ్లాసమ్ డిగ్రీ కళాశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడ్ ఆఫ్ అండ్ డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో 06 కంపెనీలు పాల్గొన్నారు. ముత్తూట్ ఫైనాన్స్, టాటా విస్ట్రాన్, అధ్యా హెచ్ ఆర్ సోల్యూశన్స్, సన్ సీరా ఇంజనీరింగ్ వర్క్స్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో 84 మంది హాజరు కాగా వారిలో 32 మంది ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన అభ్యర్థులను కళాశాల చైర్మన్ పవన్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ , నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా కూలీలతో ఎమ్మెల్యే మాటామంతి

– రూ.5 వేలు ఆర్థిక సాయం చేసిన పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్** : నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంలో ఆటోలో ఎక్కుతున్న మహిళా కూలీలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి తారసపడ్డారు. దీంతో ఆయన కారులో నుంచి దిగి మహిళా కూలీలతో మాటామంతి కలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక ప్రాంతం నుండి మహిళా కూలీలు పనులు నిమిత్తం మరో ప్రాంతానికి వెళుతుంటారని, ఆటోలనుఆశ్రయిస్తారన్నారు. కూలీలనుతరలించేటప్పుడుఆటో డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలన్నారు. మహిళా కూలీల పట్ల ఆప్యాయతతో ఎమ్మెల్యేలు రూ. 5 ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ కష్టాన్ని చూసిఆర్థికసాయంచేసినఎమ్మెల్యేకికృతజ్ఞతలుతెలిపారు. ఇంతగొప్పమన సున్న నాయకుడు నియోజకవర్గంలోఎమ్మెల్యేగాఉండడంఅదృష్టంగా భావిస్తున్నా మని, ప్రజలకష్టాలనుతీర్చడంలోపెద్దిరెడ్డికుటుంబం ముందుంటుందని నిరూ పించిందనికొనియాడారు. ఎమ్మెల్యేవెంటవైసీపీనాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కురవంక పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

– సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం

**మదనపల్లె రూరల్, మేజర్‌న్యూస్** : కురవంక పంచాయతీని ఆదర్శవంతంగాతీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు. ఇటీ వల పంచాయతీ ప్రజల సౌకర్యార్థం వేసిన తాగునీటి బోరులో నీరు పుష్కలంగాపడడంతోశనివారం పంచాయతీ సిబ్బంది చేత పైపులు, మోటారు అమ ర్చారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ పంచాయతీలోమౌలికసదుపాయాలకల్పనకుపెద్దపేట వేస్తున్నామన్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు దాదాపు పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం త్రాగునీటి బోరు వేసి ప్రజలకు నీటితో ఇబ్బంది లేకుండా చేశామన్నారు. పంచాయతీ ప్రజల శ్రేయస్సు కోసం నిర్విరామంగా పనిచేస్తున్నామని ఆయన వెల్లడించారు. ముందు పంచాయతీని మరింత అభివృద్ధి చేయడమే సంకల్పంగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. తాగునీటి బోరుకు మోటారు, పైపులు అమర్చి నీరు వదలడంతో పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తున్న సర్పంచ్ పసుపులేటి చలపతిపై ప్రశంసల వర్షం కురిపించారు.



## మన ప్రభుత్వంలో అర్హులందరికీ పెన్షన్

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకల చెరువు, , బీ కొత్తకోట, కురబలకోట మండలాలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో పింఛన్లను పంపిణీ చేసిన తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అధికార సిబ్బంది స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కలసి ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు మన ప్రభుత్వంలో ప్రజాపక్షంగా పనులు జరుగుతున్నాయి ఇక మీదట కూడా ఇలానే ప్రజల పక్షంగా వారికి ఏ సమస్య కూడా తలెత్తకుండా ముందుగానే గ్రహించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు అధికారులు సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వాటిని తీర్చి మన్ననులు పొందాలని నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేద్దామని మనకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని విధాలగా తోడ్పాటును అందజేస్తారని ప్రజాసంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందుతున్నాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హరి నారాయణ, గుత్తికొండ త్యాగరాజు, ముత్తుకూరి మౌలా, విజయ్ కుమార్, రామకృష్ణమరాజు, జేసీబీ సుధాకర్ నాయడు, మురళి స్వామి, గోపాల్ రాజు, సురేష్, కేవీ రమణ , మార్కిరి ఆంజనేయ రెడ్డి, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు ఏరియా ఆస్పత్రి, 108 అంబులెన్స్ సేవలను తనిఖీ చేసిన డిసి డాక్టర్ లోకవర్ధన్

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్‌లో కవర్ధన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుచు ప్రభుత్వ ఆస్పత్రులలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలలో భాగంగా సర్జరీలు జరిగేలా వైద్య మిత్రలు కృషి చేసి ప్రజలలో ఎన్టీఆర్ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరంరోజూవారిఓ.పివివరాలువారిలోఎంతమందిఎన్టీఆర్ వైద్య సేవ కిందన మోదుఐనారని ఆరా తీశారు. ఎన్టీఆర్ వైద్య సేవ వార్డు లోని రోగులను కలసి వారికి అందిస్తున్నా సేవలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 108 అంబులెన్సునుచెక్‌లిస్ట్ ప్రకారం తనిఖీ చేసి లాగ్ బుక్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో వైద్య మిత్ర లక్ష్మి, 108 సిబ్బంది పాల్గొన్నారు.




## వేంకటేశ్వర స్వామికి పూజలు. అభిషేకములు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతి ఆరోగ్య పురం ఎన్‌జేఆర్‌కాలనీలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వర స్వామికి ఆలయ పూజారి అమ్రునాయక్ అభిషేక పూజలు చేశారు. శనివారం ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి పంచామృతాలతో స్వామి వారి మూల విరాట్ కు అభిషేకం చేశారు. అనంతరం తులసి, పూల మాలలతో స్వామివారిని అలంకరించి పూజలు చేసి నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. మొక్కుబడిలో భాగంగా పలువురు తలనీలాలు సమర్పించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు గోత్ర నామాలతో అర్చనలు చేయించారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులకు పూజారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయం ఎదురుగా వున్న గరుత్మంతునికి ,ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయ స్వామికి పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే గ్రామానికి చెందిన మూడే కృష్ణ నాయక్ శారదమ్మ మమతా కార్తీక్ వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి భగవద్గీత పుస్తకాన్ని అందజేశారు గ్రామాలలో మత మార్పిడి జరగకుండా ఉండేందుకు కోసం అలాగే ప్రతి ఒక్కరిలో దైవభక్తి కలగాలని భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేసి ప్రతిరోజు చదవాలని సూచించినట్లు తెలిపారు.

విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం

**– టిడిపి నాయకులు మోడెం సిద్ధప్ప,రామిశెట్టి రెడ్డి కేశవ కితాబు**





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సామాజిక పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) కుమారుడు యువనాయకుడు రామిశెట్టి రెడ్డి కేశవ కితాబునిచ్చారు. శనివారం ఉదయం నీరుగట్టువారిపల్లిలోని 33వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నార న్నారు.తన అనుభవంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా వృద్ధాప్య పింఛన్లు రూ.4 వేలు,దివ్యాంగుల పింఛన్లు రూ.6 అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనేనన్నారు.ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లతో అవ్వతాతలు,వితంతువులు, దివ్యాంగులు ఆనందంగా జీవిస్తు న్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపు కలిగిన నేత అని,ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడు తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,స్థానిక టిడిపి నాయకులు సురేష్,చౌడప్ప,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పోరాటాలే సిఐటియు నినాదం

**రాజంపేట మేజర్ న్యూస్:** నిరంతర పోరాటాలే సిఐటియు నినాదమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ తెలియజేశారు. సిఐటియు 55 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పురపాలక కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా సిఐటియు పోరాడుతోందని తెలిపారు. 1970లో పురుడు పోసుకున్న సిఐటియు ఈ 55 సంవత్సరాల కాలంలో కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని అన్నారు. రానున్న కాలంలో కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు అమలు,నాలుగులేబర్‌చట్టాలురద్దు, ఈఎస్ఐ అమలు కోసం దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.వీరమణ,ప్రసాద్,లక్ష్మీదేవి, ఎం.వి రమణ, సాలమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# 2వ తేది నుండి బాలికల జూనియర్ కళాశాలలో తరగతులు ప్రారంభం

**– విద్యార్థినులు తప్పనిసరిగా తరగతులకు హాజరుకావాలి**

**– కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి వెల్లడి**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జూన్ 2వ తేది నుండి మదనపల్లి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులు ప్రారంభమవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కళాశాలకు వచ్చే విద్యార్థినుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తోందన్నారు.ఇది వరకే నోట్ బుక్స్,టెక్స్ట్ బుక్స్ ఇవ్వడం జరిగిందన్నారు. రికార్డులు, కిట్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సోమవారం కళాశాలకు హాజరయ్యే వారు మాత్రమే లిస్టులో ఉంటారని,అధ్యాపక బృందం విద్యార్థినులకు ఫోన్ చేస్తూ వున్నారని వివరించారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు,ఇంటర్లో బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడానికి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు.ఎంపీసీ,బైపిసి,సిఈసి ,హెచ్.ఈ.సి,ఒకేషనల్ కోర్సులు అందు



బాటులో ఉన్నాయని వివరించారు. ఇంటర్మీడియట్ –2025 ఫలితాలల్లో తమ కళాశాల విద్యార్థినులు జిల్లాస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారని గుర్తుచేశారు. విద్యార్థినుల తల్లిదండ్రులు బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలనుసందర్శించి,కళాశాలలో సౌకర్యాలను,అధ్యాపకబృందంవివరాలు తెలుసుకొని అడ్మిషన్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.